క్లుప్తంగా

ఫ్లెక్సీల తొలగింపు



ఫ్లెక్సీలను తొలగిస్తున్న అధికారులు

తుంగతుర్తి : స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల కేంద్రంలో సోమవారం అధికారులు వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషు కుమార్, ఎంపీఓ సందీప్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపిక



కుమారుడికి స్వీట్లు తినిపిస్తున్న తల్లిదండ్రులు

చివ్వెంల : మండల పరిధిలోని గాయంవారిగూడెం గ్రామానికి చెందిన పల్లా జానకి రాములు- చంద్రకళల కుమారుడు పల్లా అఖిల్ ఆదివారం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో బీసీ సంక్షేమశాఖ అధికారిగా ఎంపికయ్యాడు. అతడు సూర్యాపేట సిటీ టాలెంట్ పాఠశాలలో పదవ తరగతి, హైదరాబాద్‌లో ఇంటర్, జెఎన్‌టీయూలో ఇంజనీరింగ్ పూర్తిచేసి గ్రూప్-2 పరీక్ష రాశాడు. పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉద్యోగం పొందాడు. తండ్రి జానకి రాములు ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా అఖిల్‌ను గ్రామస్తులు అభినందించారు.

బతుకమ్మ విగ్రహావిష్కరణ



మూసీనది ఒడ్డున బతుకమ్మ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న జాజిరెడ్డిగూడెం వాసులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మూసీనది ఒడ్డున ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, బింగి కృష్ణమూర్తి, సోమశేఖర్, లక్ష్మణ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఖాజ, రాజ్‌కుమార్, శంకర్, సురేష్, లింగయ్య, సత్తయ్య, నాగరాజు, శేఖర్, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో హరిజన కాలనీకి గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సామ సావేందర్‌రెడ్డి సోమవారం డప్పులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.40వేల విలువైన 51డప్పులను కాలనీవాసులకు అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

పాపన్న, అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

అర్వపల్లి : కోడూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్న, అంబేడ్కర్‌ల విగ్రహాలకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, దేశగాని పాపయ్యగౌడ్, చెంచల శ్రీనివాస్, రషీద్, బ్రహ్మచారి, హరిబాబు, సోమయ్య, జానయ్య, వెంకన్న, యాదయ్య, ప్రభాకర్, వెంకన్న, పాపయ్య, గురువయ్య, లక్ష్మయ్య, రమేష్, అర్వయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్యపరీక్షలు

అర్వపల్లి : స్వస్థ్ నారీ సశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మహిళలకు వైద్యపరీక్షలు జరిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్, డాక్టర్ శ్రావణి, సీహెచ్‌ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునీత, కళమ్మ, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహితీవేత్తకు సన్మానం



వెంకన్నను సన్మానిస్తున్న కళావేదిక సభ్యులు

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల వెంకన్న జాతీయ సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపికకావడంతో సోమవారం హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో తెలుగు సాహితీ పురస్కార ఉత్సవాలలో భాగంగా ఆయనను ఘనంగా సన్మానించారు. శ్రీకళావేదిక సాహితీ కిరీటి పురస్కార నిర్వాహకులు అభి అనే కలం పేరుతో అక్షర సేవ చేస్తున్న ఉప్పుల వెంకన్నను గుర్తించి జాతీయ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్, నిర్వాహకులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సద్దుల బతుకమ్మ సంబురం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళలో బతుకమ్మలను ర్యాలీగా తీసుకెళ్లి చెరువుల వద్ద, ఆలయాల వద్ద ఉంచి ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు. - సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : సద్దుల చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట అర్బన్ : వజ్రా టౌన్‌షిప్‌లో బతుకమ్మలతో మహిళలు



సూర్యాపేటలోని శ్రీరాంనగర్ కాలనీలో..




సూర్యాపేట : పట్టణంలోని సద్దుల చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



సూర్యాపేట : ట్యాంక్ బండ్ వద్ద వేడుకల్లో మున్సిపల్ కమిషనర్



అర్వపల్లి : కుంచమర్తిలో..



నూతనకల్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తుంగతుర్తి : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



తిరుమలగిరిలో..



ఆత్మకూర్(ఎస్) : పాత సూర్యాపేటలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..



పెన్‌పహాడ్ : అనాజీపురంలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



ఆత్మకూర్(ఎస్) : నశీంపేటలో..



సూర్యాపేట : బతుకమ్మ ఆడుతున్న జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత



సూర్యాపేట: బతుకమ్మలతో పటేల్ రమేశ్‌రెడ్డి సతీమణి లావణ్య



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో భారీ బతుకమ్మతో మహిళలు



నాగారం : మాచిరెడ్డిపల్లిలో..



అర్వపల్లి : కోడూరులో..



నాగారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నూతనకల్ : చిల్పకుంట్లలో..



తిరుమలగిరిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



ఆత్మకూర్(ఎస్) : ఏపూర్‌లో..



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



చివ్వెంల : బి.చందుపట్ల గ్రామంలో..



నాగారంబంగ్లాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం



విద్యార్థులకు బెల్టులు అందజేస్తున్న డీఎస్పీ

సూర్యాపేటటౌన్ : ప్రస్తుత సమాజంలో బాల బాలికలకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని, ఇది ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. సుమన్ షోటో ఖాన్ కరాటే స్పోర్ట్స్ డూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ జేవీ రమణచే శిక్షణ పొందిన కరాటే విద్యార్థులకు సోమవారం స్థానిక బేబీ మూన్ పాఠశాలలో బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చెడు మార్గంలో పయనించకుండా కరాటేతో పాటు ఇతర కార్యక్రమాల్లో శిక్షణ ఇప్పించడం ఎంతో అవసరన్నారు. కరాటే మాస్టర్ చిన్న ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడంతో పాటు శిక్షణ పూర్తి చేసుకొని బెల్టులు అందుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బ్రౌన్, బ్లూ, ఆరంజ్, గ్రీన్, ఎల్లో బెల్ట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కరాటే మాస్టర్లు చిన్న, ఆర్.సంతోష్, రిషికేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న యోగానందచారి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలో మండల, గ్రామ యూత్ కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఖాజ, మామిడి సత్యనారాయణ, సోమయ్య, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

తిరుమలగిరి : ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రీవెన్స్ డే నిర్వహిస్తోందని తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, ఏపీఎం లక్ష్మి, మండల పంచాయతీ అధికారి భీమ్‌సింగ్ పాల్గొన్నారు.

సరస్వతీ దేవి అవతారంలో దుర్గామాత



పెన్‌పహాడ్ : లింగాలలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



తిరుమలగిరి : పూజలు చేస్తున్న భక్తులు

సూర్యాపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హనుమంత రెడ్డి పట్టణంలోని శ్రీసంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్టోబర్ 2న విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శమీ పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ వెంకటసత్యరావు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్, అధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, గోపారపు రాజు, దేవరశెట్టి సోమయ్య, అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు సోమవారం సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. నిర్వాహకులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.



సూర్యాపేట : పూజలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో సోమవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో 300మంది మహిళలు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు సోమవారం 8వ రోజు సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో అర్చకులు వరదరాజు కన్నయ్య, నర్సయ్య, యాకయ్య, నరేష్, చిరంజీవి, కాశీం, లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం జాజిరెడ్డిగూడెంలో ట్యాంక్‌బజారు నందు దుర్గామాత విగ్రహం వద్ద డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పూజలు చేశారు. అలాగే వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఖాజ, మామిడి అనిల్, సోమయ్య, శ్రీధర్‌రెడ్డి, మామిడి సత్యనారాయణ, కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, యుగేందర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.